మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 21-09-2025 | సంపుటి : 14 | సంచిక :106 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 21-09-2025 | Volume :14 | Issue:106 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066





తీరొక్క రంగలు, వేర్వేరు రకాలు, వాటన్నింటా సుగంధమే.. బతుకమ్మ పండుగ. తెలంగాణ సంస్కృతి విభిన్నమైనది. భాష, యాస, ఆచార వ్యవహారాలు ఇతరులకు పూర్తిగా భిన్నం. చెట్టు, పుట్ట, రాయి, పూలను దైవాలుగా భావించి కొలిచే సంస్కృతి ఇక్కడే కనిపిస్తుంది. ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. అలాగే తమతో పాటు ఇతరులు చల్లంగా ఉండాలనే భావించే మంచి మనస్తత్వం తెలంగాణ ప్రజల జీవన విధానంలోని ఓ ప్రత్యేకత బతుకు బతికించు అన్నదే ఇక్కడి జీవనవేదం. ఈ క్రమంలో సృష్టిలో భూమ్మీద మట్టి నుంచి వచ్చిన ఎన్నెన్నో పూలు అలా ఎన్ని పూలు పూసినా అన్నీ పరమాత్ముడి కోసమే అన్నట్లు అడపడుచులు బతుకమ్మలను పేర్చుకొని ఆ జగన్మాత కోసం, పరమేశ్వరుడి ప్రీతి కోసం బయలుదేరడమే బతుకమ్మ పండుగ విశిష్టత. ఆదివారం నుంచి ఎంగిలి పూవు బతుకమ్మతో పండుగ ప్రారంభం కానుంది.

- ఆశ్వయుజ శుద్ధపాద్యమికి ముందు..

ఆశ్వయుజ శుద్ధపాద్యమికి ముందు వచ్చే అమావాస్యను పెత్రమాస అంటారు. బతుక్మ పండుగ పేత్రమాస నాడు ప్రారంభమై మహర్నవమి రోజున సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. మొదటి రోజున ఎంగిలిపూల బతురమ్మగా తొమ్మిదో రుజు సద్దుల బతుకమ్మగా జరుపుకుంటారు. బతుకమ్మను పేర్చుకోవడానికి ముందు రోజే గ్రామం వెలుపల చేన్లు, చెలకలలో పెరిగిన తంగేడు, సీతజడ, తదితర పూలను సేకరించి ఇంటికి తెచ్చుకుంటారు. తెచ్చుకున్న వారి ఇంటిలో ఈ పూలు ఒకరోజు నిద్రచేస్తాయి. ఆ విధంగా నిద్ర చేసిన పూలతో బతుకమ్మ పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారు. అంతే కాకుండా ముందురోజు మొగ్గలుగా ఉన్న పూలు తెచ్చుకొని బతుకమ్మ పేర్చుతు న్నపుడు నోటితో పూలను ఊది పేరుస్తారు. ఆ విధంగా పూలను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. రంగురంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుదూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడతారు. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు.

- ఏ రోజు ఏ బతుకమ్మ అంటే..

ఈ నెల 21తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, 22న రెండో రోజు అటుకుల బతుకమ్మ, 23న మూడవ రోజు ముద్ద పప్పు బతుకమ్మ, 24న నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మ, 25న ఐదవ రోజు అట్ల బతుకమ్మ, 26న ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, 27న ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, 28న ఎనిమిదవ రోజు వెన్నముద్ద బతుకమ్మ, 29న తొమ్మిదవ రోజు సద్దుల బతుకమమ్మ ఇలా రోజుకో పేరుతో అమ్మవారిని కొలుస్తారు. ఆ రోజున అలిగిన బతుకమ్మకు నివేధన ఉండదు. మిగిలిన రోజుల్లో రకరకాల ప్రసాదాలను గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు.

ఉత్సాహంగా జరుపుకునే పండుగ..

- ఆరుణబాయి, ఏవో, ఆసిఫాబాద్

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ అడపడుచులు బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ పండుగతో తెలంగాణ సంస్కృతి మూలాలు తెలుసుకునే గొప్ప అవకాశం ఉంటుంది. ఇలాంటి సాంస్కృతిక పునర్జీవం నేటి సమాజానికి ఎంతో అవసరం.

భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు..తెలంగాణ ప్రాంతంలో ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ప్రత్యేక పండుగ బతు కమ్మ. పండుగ ప్రారంభమవుతుందంటే ఆడబిడ్డలు పుట్టింటికి వస్తారు. దీంతో ఇళ్లు కళకళలాడుతాయి. ఒకరి సద్దులు మరొకరు తీసుకోవడం సంతోషం కలిగించే అంశం.

## కవిత షాకింగ్ కామెంట్స్..



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే హైదరాబాద్) కల్వకుంట్ల కవిత మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు. హరీష్ రావు టార్గెట్‌గా మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే భారీ అవినీతి జరిగిందని ఆరోపించారామె. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆమె.. ఇరిగేషన్ శాఖ విషయంలో 2016లోనే కేటీఆర్‌ను అలర్ట్ చేశానని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట విషయంలో ప్రతి నిర్ణయం

2లో

## రాహుల్ గాంధీ తుస్సు బాంబులేశాడు..

# రామచందర్ రావు సెటైర్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే హైదరాబాద్) ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ అంశంపై హైడ్రోజన్ బాంబు వేస్తామంటే తాము భయపడ్డామని.. కానీ పేలని తుస్సు బాంబ్‌లేశారని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుఎద్దేవా చేశారు. ఓటుచోరీ అంటూ రాహుల్ గాంధీ అసత్యాలు ప్రసారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం చాలా గొప్పదని ఉద్ఘాటించారు. రాజ్యాంగమే మనల్ని కాపాడుతోందని నొక్కిచెప్పారు. ఓటు చోరీ అంటూ ప్రజలను రాహుల్ గాంధీ భయపెడుతున్నారని మండిపడ్డారు రామచందర్ రావు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో రామచందర్ రావు చిట్‌చాట్ చేశారు. బోగస్ ఓట్ల (%దీశీస్త్రబం ఎశీవం%)ను కూడా రాహుల్ గాంధీ ఓటు చోరీ అని అంటున్నారని ఫైర్ అయ్యారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ఒక వ్యక్తిని ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతంలో యాడ్ చేస్తే ఓటు చోరీ అని అంటారని



చెప్పుకొచ్చారు. తాము కూడా తెలంగాణలో ఓటు చోరీపై చాలా సార్లు ఎలక్షన్ కమిషన్‌ను కలిశామని గుర్తుచేశారు. ఇలాంటి చిన్న విషయం కూడా తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. బోగస్ ఓట్లు వేరు, ఓటు చోరీ వేరని స్పష్టం చేశారు. ఎలక్షన్ ఓటరు లిస్ట్‌లో డిలీట్ చేయాల్సినవి చాలా ఉన్నాయని గుర్తుచేశారు. డిలీట్ చేయమని దరఖాస్తు చేస్తే.. విచారణ చేసి డిలీట్ చేస్తారని తెలిపారు రామచందర్ రావు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్ష్ర =వసుసుఎ%) ఢిల్లీ పర్యటనపై టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు సెటైర్లు గుప్పించారు. 50 సార్లు ఢిల్లీ వెళ్లినందుకు రేవంత్‌రెడ్డికి ఆఫ్ సెంచరీ సెలబ్రేట్ చేయాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోబియా పట్టుకుందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సవాల్ విసిరారు. గ్రూప్ వన్

## మేడారం అభివృద్ధిపై దిశానిర్దేశం.



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఈ నెల 23వ తేదీన మేడారం లో పర్యటించనున్నారు. మేడారం అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి పలు సూచనలు చేయనున్నారు. అక్కడే అభివృద్ధిపై సమీక్షించి డిజైన్లను ఖరారు చేయనున్నారు. అయితే, మేడారం అభివృద్ధిపై ఇవాళ (శనివారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడారం అభివృద్ధి ప్రణాళికపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 23వ తేదీన మేడారం అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి సమ్మక్క సారలమ్మ పూజారులను సంప్రదించనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. పూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతో మేడారం అభివృద్ధి పై డిజైన్లను విడుదల చేయనున్నారు ముఖ్యమంత్రి. మేడారం జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని ఆశిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ క్రమంలోనే గద్దెలను యథాతథంగా ఉంచి సంప్రదాయాలను తూచా తప్పకుండా గౌరవించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని దిశానిర్దేశం

2లో

# మేడారం అభివృద్ధిపై దిశానిర్దేశం.

చేశారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆ ప్రాంత సంప్రదాయ వృక్షాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 23వ తేదీన సీఎంతో పాటు మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు మేడారం వెళ్లనున్నారు.

# రాహుల్ గాంధీ తుస్సు బాంబులేశాడు.. రామచందర్ రావు సెటైర్లు

విషయంలో అభ్యర్థులు అందరికీ నష్టం జరుగుతోందని చెప్పుకొచ్చారు రామచందర్ రావు.

జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం...

తెలంగాణలో 13 ఏళ్ల నుంచి గ్రూప్ వన్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో అధికారుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని తెలిపారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఉస్మానియాకి వెళ్లిన రేవంత్‌రెడ్డి రూ.1000 కోట్లు ఇస్తానని చెప్పారని గుర్తుచేశారు. మెస్ బిల్లులు, హాస్టల్స్ మెయింటనెన్స్ లేక విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్‌రెడ్డి అమలు చేయాలని.. కానీ ప్రతిసారీ కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయొద్దని హితవు పలికారు. పాకిస్థాన్, భారతదేశం మధ్య జరిగిన యుద్ధంలో ఎన్ని విమానాలు కూలిపోయాయో చెప్పామంటే ఎలా సాధ్యమని రామచందర్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# కవిత షాకింగ్ కామెంట్స్..

కేసీఆర్ దేనని హరీష్ రావు.. పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారని కవిత తెలిపారు. హరీష్ రావుపై కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తప్ప మరే విషయంలోనూ తనకు కోపం లేదన్నారు కవిత.ఇక పార్టీ బహిష్కరణ, కొత్త పార్టీ స్థాపన వంటి అంశాలపైనా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త పార్టీ పెట్టాలా? లేదా? అనే దానిపై తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. పార్టీ పెట్టేముందు కేసీఆర్ వందల మందితో చర్చలు జరిపారని గుర్తు చేసిన కవిత.. ప్రస్తుతం తాను కూడా అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని తానేనని కవిత వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన తనకు అస్సలు లేదన్నారు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనకు ఫోన్ చేయలేదని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఎవరినీ అప్రోచ్ కాలేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పదే పదే తన పేరును ఎందుకు తీసుకొంటున్నారో తెలియదన్నారు. ముఖ్యమంత్రి రేవంతే కాంగ్రెస్ నుంచి బయటకు పోతున్నాడేమో అని సెటైర్లు వేశారు కవిత. ఒక వర్గం కోసం కాదు.. ప్రజలందరి కోసం పని చేయాలనుకుంటున్నట్లు కవిత తెలిపారు. బీసీ ఇష్యూ తన మనస్సుకు దగ్గరగా అనిపించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను ఫ్రీ బర్డ్ అని.. తన ద్వారాలు తెరిచే ఉన్నాయన్నారు. చాలామంది తనను వచ్చి కలుస్తున్నట్లు కవిత తెలిపారు. తనతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్ట్ చాలా పెద్దదే ఉందన్నారు కల్వకుంట్ల కవిత.

## మండలంలోని పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 20)** మండల పరిధిలోని పలు వ్యవసాయ క్షేత్రాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్లు జి స్వాతి ఎన్ నలిని లుశనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన వరి మరియు పెసర విత్తనాలను ఉత్పత్తి చేయాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి మరియు పెసర విత్తనాలను సరఫరా చేసి విత్తనోత్పత్తిని గ్రామాలలో ప్రోత్సహించేందుకు గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం (క్వాలిటీ సీడ్ ఇన్ ఎవరీ విలేజ్) అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జి.స్వాతి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.నలిని అసిస్టెంట్ ప్రొఫెసర్ వ్యవసాయ పరిశోధన స్థానం, కంప సాగర్. నాగారం మండలంలోని నాగారం వర్ధమానుకోట, ఈటూరు, గ్రామాలలోని వరి కేఎన్ఎం 1638 మరియు పెసర ఎం జి జి 385 క్షేత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో కొత్త రకాలలో ఎదుగుదల, పిలకల శాతం, పురుగులు, తెగుళ్లను లక్షణాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సాయిరాజ్ సంధ్య శ్రీను రైతులు బద్దం వెంకటరెడ్డి ఆకారపు శ్రీను మోదుగు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన గైగుల్ల లింగస్వామి



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 20)**మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన గైగుళ్ల లింగస్వామి శనివారం కాంగ్రెస్ పార్టీ నీ వీడి నాగారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లెట్లపెల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో డీ కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి జి. సైదులు, జి. వీరయ్య యాదగిరి సతీష్ రాజశేఖర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలు






**కాజిపేట్ సెప్టెంబర్ 20 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం డీజిల్ కాలనీ యందు కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు ప్రిన్సిపాల్ శిరీష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పిల్లలందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి చాలా చక్కగా నృత్యాలు చేస్తూ బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను కూడా విద్యార్థులకు అర్థమయ్యేలాగా కులమత బేధాలు లేకుండా అందరి పిల్లలు కలిసి బతుకమ్మ సంబరాలు జరుపుకునేలా ఈ సంబరాలను పాఠశాల యందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష విజయ్ రఘువీర్ సమ్మయ్య శ్రావణి నవత మమత భారతి పద్మ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ చాలా చక్కగా బతుకమ్మ ఆడడం జరిగింది

# మహిళలు స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మండల వైద్యాధికారి ఎనగందుల నాగరాజు



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 20)** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎనగందుల నాగరాజు అన్నారు.స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్పెషలిస్ట్ డాక్టర్.యశ్వంత్ జనరల్ మెడిసిన్, డాక్టర్ సిహెచ్.పూనం, జనరల్ మెడిసిన్ లు హాజరై మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ యనగందుల నాగరాజు మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం మొత్తం బావుంటుందని అన్నారు.స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చూడడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ,స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని ఇఎన్టి ,నేత్ర,రక్తపోటు,మధుమేహం, దంత, నోటి, రొమ్ము,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత, టీబీ, ప్రత్యేక నిపుణులతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. మాతా శిశు సంరక్షణ, స్థానికంగా లభించే పౌష్టికాహారం గురించి తెలియపరచడం లాంటి విషయాల మీద అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు.ఈ సేవలు ఆరోగ్య శాఖ, మాతా శిశు సంక్షేమ శాఖ ద్వారా లబ్ధి దారులకు అందే విధంగా చూడడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పిహెచ్ఎన్ఓ అరుణ కుమారి,సూపర్ వైజర్ వినోద నర్సింగ్ ఆఫీసర్లు సుజాత, యాదగిరి ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి

## కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన జనసేన పార్టీ నాయకులు







**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోన్ ఉన్నటువంటి గూడ్స్ షెడ్ రోడ్డు సరైన డివైడర్ లేకపోవడం వల్ల ప్రతిరోజు యాక్సిడెంట్ గురవడం జరుగుతుంది, పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాపాయం అయ్యేంతవరకు ఎదురుచూడకుండా తక్షణమే ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా జనసేన పార్టీ కార్యకర్తలు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ గారిని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి అక్కడ ఒక డ్రైవ్ ఏర్పాటు చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగేంద్ర , వెంకటేశ్వరరావు ,కొల్లా శంకర్ ,వేముల మహేష్, పండుగ సూర్య , రామకృష్ణ, శ్రీనివాస్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన

## ఆచరణ అమోఘం ప్రజా సంక్షేమంలో నూతన అధ్యాయం





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నది ప్రజా ప్రభుత్వమని నిరంతరం ప్రజలకు అందుబాటులో అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు మరియు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి నాంది పలికింది అన్నారు, మరియు మూతపడిన ఐడియల్ కంపెనీ ఎన్నో ఏళ్లుగా వాటర్ వర్క్స్ కు సుమారు రూ.40 కోట్లు బాకీ పడింది.ఈ కారణంతో కంపెనీలో పనిచేసి రిటైర్ అయిన 170 కుటుంబాలకు వాటర్ వర్క్స్ సంస్థ నీటి సరఫరాను నిలిపివేసింది. సదరు బాధితులు రమేష్ కి సమస్యను విన్నవించడంతో ఆయన వాటర్ వర్క్స్ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే నేటి సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు.దీంతో వారు రమేష్ కి మరియు వాటర్ వర్క్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కుక్కల రమేష్ ,అరుణ్, మధు, నర్సింగరావు, శివా చౌదరి రాజేందర్, జ్యోతి ,రజిని, తదితరులు పాల్గొన్నారు.

# ఇకనైనా కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం కళ్లు తెరవాలి

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత శివ చౌదరి



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**అమెరికా ట్రంప్ ప్రభుత్వం విచక్షణారహితంగా విధిస్తున్న పన్నుల టారిఫ్ విధానానికి, అలాగే ప్రవాస భారతీయుల వీసా విషయంలో చూపుతున్న వ్యతిరేక విధానాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా కేంద్ర ఎన్ డి ఏ ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థులకు,వ్యాపారస్తులకు అవసరమైన మౌలిక వసతులు, విద్య - వైద్య ప్రమాణాలు, అలాగే వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులు పెంచినట్లయితే మన యువతరాన్ని,నైపుణ్యం కలిగిన వ్యాపారవేత్తలను మనం కాపాడుకోవచ్చు.

మన ప్రధానమంత్రి మోడీ, ట్రంప్ మంచి స్నేహితులమంటారు. అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ కి స్నేహం అంటే ఏంటో తెలీదు.

ప్రపంచాన్ని జయించగలిగే సత్తా భారతీయుల్లో ఉంది. ప్రపంచంలో ఉన్న మేటి కంపెనీల అధిపతులందరూ భారతీయులే. కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరవాలి. నైపుణ్యం కలిగిన మన మానవ వనరులను మనం కాపాడుకోవాలి. ట్రంప్ హెచ్ వన్ బి వీసాల నియంత్రణ నిర్ణయాలను విమర్శనాత్మకంగా చూడకుండా, విప్లవాత్మకంగా, ఆలోచనత్మకంగా, ఆదర్శవంతంగా తీసుకొని, మన యువతరాన్ని మనం కాపాడుకున్నట్లయితే.. దేశ భవిష్యత్తును మరింత అద్భుతంగా తీర్చిదిద్దుకునే సదవకాశంగా భావించవచ్చు.

అయితే ఇది కేంద్రంలో ఉన్న బిజెపి పెద్దలు దేశ నిర్మాణానికి యువతరం అవసరమనేది గుర్తించి సదవకాశం గా మలుచుకునే శక్తి వారిలో ఉండాలి.

ఇకనైనా మన బావి యువతరాన్ని రక్షించుకుందాం, దేశ నిర్మాణాన్ని మరింతగా పురోగభివృద్ధి చెందేలాగా కృషి చేద్దాం అని గాదె శివ చౌదరి ప్రసంగించారు.

# పసునూరు ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు




**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 20)** నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో శనివారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ బతుకమ్మ మన తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాన్ని వైభవాన్ని పెంపొందించేటువంటి పండుగ అని ప్రకృతిని ఆరాధించే పండుగ అని అన్నారు.ఈ సందర్భంగా ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు ప్రతి తరగతి నుండి విద్యార్థులు బతుకమ్మలు చేసి బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. విద్యార్థుల పాటలు నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు సోమసుందర్ రవి లింగరాజు కృష్ణ నాగరాజు, విజయలక్ష్మి సాధన రాధా హసీనా సుమారాణి మహేష్ లింగయ్య వీరన్న నరేష్ అశోక్ సాయిరాం తిరుమల విద్యార్థులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన అరికెపూడి గాంధీ

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గోవింద్ హోటల్ చౌరస్తా లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి(యు జి డి) పైప్ లైన్ అకస్మాత్తుగా పగిలిపోవడం వలన వెంటనే చేపట్టిన పైప్ లైన్ పునరుద్ధరణ పనులను, జలమండలి అధికారులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజి(యు జి డి) పగిలిపోయిన విషయం తెలియగానే సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగినది అని, చాలా సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులు అవడం వలన ,వాటి జీవిత కాలం తగ్గడం వలన, అకస్మాత్తుగా పగిలిపోవడం జరుగుతుంది అని, ఇటువంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటామని, ఇట్టి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామని, పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా యు జి డి పైప్ లైన్ ఆకస్మికంగా పగిలిపోవడం చాలా దురదృష్టకరం అని, పైప్ లైన్ పగిలిపోవడం డ్రైనేజి పొంగి పొర్లడం జరుగుతుంది అని, మ్యాన్ హోల్స్ కుంగిపోవడం వల్ల సమస్య ఎదురైనది అని, డ్రైనేజి సమస్య తలెత్తకుండా చూడలని, అధికారులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. జలమండలి, జి హెచ్ ఎం సి ,ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకొని యు జి డి పైప్ లైన్ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది. పనులలో వేగం పెంచి,నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి మళ్ళీ పునరావృతం కాకుండా చూడలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేస్తానని, ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని, అన్ని వేళలో



అందుబాటులో ఉంటానని గాంధీ తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జి ఎం. హరి కృష్ణ, డీజీఎం. నాగప్రియ, మేనేజర్ ప్రియాంక జిహెచ్ఎంసి ఏ ఈ శ్రావణి మరియు నాయకులు ఎండి ఇబ్రహీం,శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రాజిరెడ్డి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



**తిరుమలగిరి(నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ):** డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (డి ఎం జే యు) తిరుమలగిరి మండల శాఖ కార్యవర్గాన్ని శనివారం నాడు సభ్యులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా కొత్తగట్టు రాజు ,ప్రధాన కార్యదర్శిగా నిమ్మల వీరస్వామి గౌడ్, ఉపాధ్యక్షులుగా పోరెళ్ళ వెంకన్న, సహాయ కార్యదర్శిగా బేతు ప్రవీణ్, కోశాధికారిగా కొమ్ము ప్రవీణ్ , కార్యవర్గ సభ్యులుగా మద్దెల మల్లయ్య చాపలనవీన్ కుమార్ మల్లేష్ నాయక్ ,లింగాలసురేష్ , వెంకన్నగౌడ్ ఎర్రవెల్లి వెంకన్న, ఈదునూరి యాకయ్య తదితరులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ నాయకులు ఎండి రెహమాన్ బి వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు.



# కేఎల్ రెడ్డి నగర్ లో రోడ్డు పనులను పర్యవేక్షించిన అధికారులు, కప్పర సాయికిరణ్ గౌడ్



**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలో ని కేఎల్ రెడ్డి నగర్ లో నూతన రోడ్డు పనులను మున్సిపల్ డి ఈ. రూప, ఏఈ. స్రవంతి లతో కలిసి మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మల్లాపూర్ డివిజన్లో అత్యధిక అభివృద్ధి పనులు కొనసాగుతుందని తెలిపారు. కేఎల్ రెడ్డి నగర్ లో రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ మైయితీల్ యాకుబ్ రెడ్డి, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

# ఫాతిమా హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల పరిధిలోని ఫాతిమా హైస్కూల్లో శనివారం ఘనంగా బతుకమ్మ జరిగాయి. ఈ సంబరాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని, సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో ప్రకృతిని కొనియాడారు. ఈ సందర్భంగా ఫాతిమా హైస్కూల్ బాలరాజు మాట్లాడుతూ బతుకమ్మ పండుగను తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ జరుపుకుంటారు, ఇది ప్రకృతిని, భూమిని, నీటిని గౌరవించే పూల పండుగ అని అన్నారు ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపల్ రాము. అడ్మినిస్ట్రేషన్ అంతోని. జోష్ణ. సోమన్న. నవీన్. అలీ, ఉపేందర్, సిహెచ్ సునీత, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు,






# మాధారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**హైదరాబాద్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం మాదారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది.

మాధారం గ్రామంలో జరుగుతున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మూడవ రోజు వివిధ సేవా కార్యక్రమాలతో సార్థకమైంది.

యశోదా హాస్పిటల్స్ సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ టెస్టులు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు చేసి, వైద్య సలహాలు మరియు అవసరమైన



మందులు అందజేయబడినాయి. గ్రామ ప్రజలకు ఇది ఎంతో మేలు చేకూర్చింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ రేవ్. బ్రదర్ అరుణ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ పి. జయంతి రెడ్డి శిబిరాన్ని సందర్శించారు. వారిని ఎన్ఎస్ఎస్ బృందం ఘన స్వాగతం అనంతరం జెండా ఆవిష్కరణ చేసి, గ్రామ సర్పంచ్‌తో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ సభ్యుడు నవీన్ అందరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వారి విలువైన సేవా కార్యక్రమాలకు అభినందించారు.

## పుల్లూరి ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల నాయకులు



**సూర్యాపేట జిల్లా (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల పరిధి వెలిశాల గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్లూరి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణు రావు, మండల నాయకులు ధూపాటి మల్లయ్య, పత్తేపురం సుధాకర్, ఆలకుంట్ల కృష్ణ, పల్లె చందు మండల గ్రామ నాయకులు తదితరులు కలిసి నివాళులర్పించారు.

## నాచారం ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్ సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్)** ఆదివారం నుండి ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని నాచారం మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని తెలియజేస్తూ నాచారం కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.కష్టాలనుంచి రక్షించి నాచారం డివిజన్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ప్రార్థించారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి ని హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నేతలు

### - ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో



**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ లో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ క్యాంప్ 3.4.5 బస్తి సమస్యలపై అకాలవర్షాల వల్ల రాకపోకలకు రోడ్లు అస్తవ్యస్తంగా ఏర్పడడంతో ఉస్మానియా యూనివర్సిటీ కి ముఖ్యమంత్రి కేటాయించే నిధులతో బస్తి రోడ్ల కు మర్మతులు చేయాలని వెంనరేందరరెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది.
వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి అతి త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి , హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ శాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా) డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న తదితరులు పాల్గొన్నారు.



## తొండ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ, దసరా ఉత్సవాలు

**తిరుమలగిరి(నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**జడ్.పి.హెచ్.ఎస్ తొండ పాఠశాలలో శనివారం బతుకమ్మ, దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనైనది. దీనిలో భాగంగా ప్రతి తరగతి నుండి విద్యార్థిని,విద్యార్థులు ఆసక్తితో వివిధ రకాల రంగు రంగుల పూలతో బతుకమ్మ ను పేర్చినారు. దీనిలో అత్యంత పెద్దదిగా ఆరవ తరగతి బతుకమ్మ నిలిచింది. ప్రతి తరగతి నుండి విద్యార్థినులు చక్కగా ముస్తాబై బతుకమ్మ ఆడుతూ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అలాగే దసరా ఉత్సవాలలో భాగంగా జమ్మి కొమ్మ నాటి దాని గొప్పతనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.పిల్లలతో కలిసి ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటల్లో పాల్గొన్నారు. ఈ సంబరాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి వెంకటేశ్వర్లు, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సైదులు,ధరావత్ వెంకటి, రఘుపతి, సైదులు, నాగన్న, సత్యనారాయణ, పిఈటి వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పెన్షన్ దారులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

### మహాధర్నా నిర్ణయించిన ఎమ్మార్పీఎస్ ,వి హెచ్ పి ఎస్ , సి పి హెచ్ పి ఎస్





**నమస్తే హైదరాబాద్ ,సెప్టెంబర్ 20(ధర్మసాగర్)** ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గంగారం శ్రీనివాస్ మాదిగ గారి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరి సోమన్న మాదిగ గారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000 మరియు చేయుత పెన్షన్ దారులకు 4000 రూపాయలు వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 నుండి 6000 మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు గీత కార్మికులు బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000 వరకు ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త పెన్షన్ కొత్త పింఛన్ మంజూరు చేయలేదని విమర్శించారు కండరాల క్షీనత కలిగిన వారికి 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారుధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్ణయించడం జరిగినది తదనంతరం గ్రామపంచాయతీలో ఉన్న ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో నక్క రత్నం మాచర్ల బాబు నక్క ప్రమీల గంటే లక్ష్మి చిలుక రాజు చింత దేవయ్య ఆరోగ్యం చిలుక శాంత మేకల ప్రమీల సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సింగారపు అన్వేష్ మాదిగ ధర్మసాగర్ మండలం ఉపాధ్యక్షులు చిలుక రాజు ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ శ్రీ గాయత్రి స్కూల్ మరియు సర్ మౌంట్ స్కూల్ లో వైభవంగా బతుకమ్మ సంబరాలు.
పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం.
ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం మరియు కాలనీ మహిళలు ,కాలనీ సభ్యులు పాల్గొన్నారు

## హబ్సిగూడ డివిజన్ శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ వాసవి నగర్ కు చెందిన శేఖర్ చారి వెంకట్ రెడ్డి నగర్ లో వెల్డింగ్ వర్క్ జీవనం కొనసాగిస్తున్నారు. శనివారం శేఖర్ ఆకస్మికంగా మృతి చెందారు.శేఖర్ చారి కుటుంబ సభ్యులను ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబనికి ఎప్పుడు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. శేఖర్ చారి అంతక్రియలు అయ్యేవరకు దగ్గరుండి తగిన సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమం సీనియర్ కాంగ్రెస్ లీడర్ శ్రీనివాస్ చారి, ప్రకాష్,కార్తీక్,రఘు పటేల్,బాబీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రామంతపూర్ చిన్న చెరువులో బతకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేయాలి

### - ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ సంప్రదాయాలకు, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలను రామంతపూర్ చిన్న చెరువులో నిర్వహించేందుకు కావలసిన సదుపాయాలను కల్పించాలని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గోధుమల రాజు ని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగా, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి లు శనివారం కలిసి వినతి పత్రం సమర్పించారు.గత 20 సంవత్సరాలుగా ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న బతుకమ్మ సంబరాలు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ చిన్న చెరువులో బతుకమ్మ పండుగ జరుపుకునేందుకు తగిన సదుపాయాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ, చిన్న చెరువులో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని డి.ఇ. నాగమణి కి ఆదేశాలు జారీ చేశారు.



# అంబరాన్ని అంటిన సర్ మౌంట్ బతుకమ్మ సంబరాలు





**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** పిల్లలు తల్లిదండ్రులు,మహిళా మణుల తో సర్ మౌంట్ స్కూల్ బతుకమ్మ సంబరాలు సెవెన్ హిల్స్ కాలనీ గ్రౌండ్ లో అధ్యంతం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి ఆడపడుచులు సా%శీ%ప్రదాయంగా చేసుకునే 9 రోజులు పువ్వుల పండుగ బతుకమ్మని సర్ మౌంట్ యాజమాన్యం చాలా గొప్ప గా నిర్వహించారు అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లకి మన సంస్కృతి సాంప్రదయాలు అవగాహన వస్తుంది అన్నారు. పిల్లలు చేసిన దసరా అమ్మవారి అవతారాలు, దసరా పండగ చెడు పైన మంచి గెలవడం స్కిట్ ప్రదర్శనలు ఆకర్శించాయి అన్నారు పిల్లలకి తల్లితండ్రులకి బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ చైర్మన్ బాణాల విజేయందర్ రెడ్డి, డైరెక్టర్ శ్రావ్య రెడ్డి, ప్రభాకర్, నరేష్, సెవెన్ హిల్స్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా, ఉపాధ్యాయ బృందం, తల్లి తండ్రులు, పిల్లలు, కాలనీ వాసులు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

# ఉప్పల్ కుమ్మరి సంఘం భవనం నిర్మిస్తా : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ కుమ్మరి సంఘం ప్రతినిధులు కుమ్మరి సంఘం భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఉప్పల్ కుమ్మరి సంఘం భవనం నిర్మించి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కురుమ సంఘం నాయకులు జి.బోగుట యాదయ్య, జి. మల్లేష్ ,భాస్కర్, అశోక్ ఫోటో,బుల్లెట్ కృష్ణ, ఎన్. జంగయ్య,బి. ప్రకాష్, జి. రాధా కిశోర్, కీసర భిక్షపతి,జి మహేశ్ భిక్షపతి,జి. కృష్ణ (సత్తయ్య)
తదితరులు పాల్గొన్నారు.

# లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## - తెలుగు విభాగం అధ్యాపకురాలు పున్న ధనలక్ష్మి ఆధ్వర్యంలో







**హైదరాబాద్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం అధ్యాపకురాలు పున్న ధనలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సుశీల్ తుకారం అంబాద్కర్, డా. సోఫాన్ కాశీనాథ్ (కామర్స్, మేనేజ్మెంట్) డా. గణేష్ బంగాలె (కెమిస్ట్రీ విభాగాధిపతి) గోవింద్ సర్, ఈ కార్యక్రమంలో జంషీద్ , రేష్మ , రమాదేవి,చంద్రకళ ,సునీత ,శ్వేతా శ్రీదేవి,డా. సంధ్యా దాస్, దేవర్షి, విశాల్, సాయినాథ్ సర్ మరియు కళాశాలలోని ఆఫీస్ వారందరు తదితరులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

# రక్తం దానం చేయండి ప్రాణదాతలు కండి ఏటుకూరి బ్రహ్మయ్య





**నమస్తే హైదరాబాద్ :** అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న అని, ప్రతిరోజు సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రపంచవ్యాప్తంగా చనిపోతున్నారని ఆరోగ్యంగా ఉన్నవారు యువకులు కానీ, నడి వయసు ఉన్నవారు కానీ ఎవరైనా సరే రక్తం ఇవ్వడానికి ముందుకు రావాలని మీరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని బ్రహ్మయ్య అన్నారు అదే మనం ఆపదలో ఉంటే మనకి రక్తం అవసరం అయితే వేరొకరు రక్తం ఇస్తేనే కదా మనం బ్రతికేది అని, ప్రభుత్వం వద్ద ఎల్లప్పుడూ రక్తం అందుబాటులో ఉంటేనే కదా మనకు అందించేది అని మంచి మాట పలికారు పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నా ప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం శనివారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య పిలుపుమేరకు కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తం అందించారు ముందుగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నా ప్రసాద్ తన రక్తాన్ని అందించారు ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక స్పృహతో ప్రతి ఒక్కరూ రక్తం ఇవ్వడానికి ముందుకు రావాలని మనం ఇచ్చిన రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్, మద్దినేని సత్యనారాయణ,వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ గోపాలరావు, గల్లా బాబురావు, భాష్యం ఆంజనేయులు, మక్కెన సాగర్, హంద్ర ప్రసాద్, పెనుముచ్చు రమేష్, సరిపూడి గోపి, క్లస్టర్ ఇంచార్జ్ అజిముల్లా ఏటుకూరి అరవింద బాబు, ముంతాజ్, గంగినేని లీలావతి, సుజాత, జాగర్లమూడి రఘు, గోగులపాటి కోటేశ్వరరావు, గోగులపాటి వెంకటేశ్వర్లు, రక్తదాన దాతలు సుధీర్, దగ్గుపాటి నాగరాజు, ఎస్సీ నాయకులు పాటిబండ్ల యోహాను, కంచర్ల సుధాకర్, కృష్ణకుమారి , హాస్పటల్ ప్రధాన వైద్యులు విద్య, సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని నాచారం వార్డు కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ విఎచ్ పి ఎస్ మహా ధర్నా

## - కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ప్రతినిధులు

**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శనివారం నాచారం మున్సిపల్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి కోరిపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం వయిస్తే, ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కేశవులు, ఎమ్మార్పీఎస్ ఉప్పల్ కోఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు, నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీ మూర్తి, నాగరాజు, కోరపాక యోగేష్, సునీల్, విహెచ్పిఎస్ అనిల్, సుమన్, సైదులు, కిషన్, సోమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్):**మొక్కల పెంపకం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. పట్టణంలో శనివారం ఉదయం 8 వ వార్డు క్లబ్ రోడ్డు నందు జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు , ప్రజలతో కలిసి ఆయన మొక్కలను నాటారు.

క్లబ్ రోడ్డు లో రూ .18 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తయారు చేయడం లక్ష్యంతో ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమ సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం తల్లి%-%చిన్నారుల కోసం పాలిచ్చే ప్రత్యేక గదిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ బ్యూల గ్రేస్, స్టెల్లా కారుణ్య, రమా ప్రియ, ధర్మతేజ, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ పరిశీలకులు ఘట్టమనేని హరిబాబు, మన్నేపల్లి వరప్రసాద్, రాష్ట్ర విద్యాశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసులు, కొడాలి కోటేశ్వరరావు, చదలవాడ కొండయ్య, ప్రైమరీ హెల్త్ సెంటర్ చైర్మన్ కొచ్చర్ల శ్రీను, కాకుమాని మల్యాద్రి చేవూరి రమేష్, చుండి అక్కయ్య, కొచ్చర్ల తనూజ్, ద్రోణాదుల అశోక్ బాబు, కొచ్చర్ల మురళీకృష్ణ, కొచ్చర్ల శ్రీహరి, బెజవాడ ప్రసాద్, కల్లూరి శైలజ, షేక్ సలాం, గద్దం మాలకొండయ్య, ముచ్చు వేణు,



సవిడిబోయిన వెంకటకృష్ణ, రావూరి రామకోటయ్య, షేక్ మున్నా, మురారిశెట్టి సుధీర్, కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు, చక్క కేశవ, తలమంచి బ్రహ్మయ్య, చుండూరి శ్రీను, మేడ మల్లికార్జున, గుర్రం మధు, భవనాసి వెంకటేశ్వర్లు, షేక్ రూబీ, అహ్మద్ బాషా, జియావుద్దీన్, మూస, కళ్యాణ్, ఖాదర్ బాషా, చనమాల శ్రీధర్, శ్యామ్, పాలేటి కోటేశ్వరరావు, మంచిరాజు మురళీకృష్ణ, అన్ని వార్డు అధ్యక్షులు ,తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కంపాక్టర్ నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు



**నమస్తే హైదరాబాద్ :** స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా మున్సిపాలిటీకి రోజువారి చెత్తను సేకరించడానికి కంపాక్టర్ నూతన వాహనాన్ని ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో, మునిసిపల్ కమిషనర్ కే అనుష , తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలనీల సమగ్రాభివృద్ధే ప్రజాపాలన ప్రధమ లక్ష్యం ఋ- గ్రేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్

### భవాని నగర్ కాలనీ బస్తీ బాట కార్యక్రమంలో ప్రధాన సమస్యగా ఉన్న బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు






**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ లోని భవాని నగర్ కాలనీలో ప్రధాన సమస్యగా ఉన్న బాక్స్ డ్రైన్ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. గత మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి వదిలేసిన బాక్స్ డ్రైన్ పనిని ప్రారంభించాలని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ ని ఈనెల 16వ తేదీన భవాని నగర్ కాలనీ వాసులతో కలిసి వినతి పత్రాన్ని అందజేయగా శనివారం బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం అవ్వడం తో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాబా ,నిర్మల దేవి ,శ్రీమన్నారాయణ ,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు కె.సురేష్ గౌడ్ ,కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వరూప్ నగర్ కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి

-అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం

-ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్వరూప్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.

శనివారం ఉప్పల్ డివిజన్లోని స్వరూప్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు రజిత పరమేశ్వర్ రెడ్డి తెలుసుకున్నారు.స్వరూప్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి , పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు.స్వరూప్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తో పాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్వరూప్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,ఈ.ఈ.హరి లాల్ , హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారి సత్యనారాయణ ,డి.ఈ. వెన్నెల గౌడ్ ,డిఈ చందన ,ఏ.ఈ. రాజ్ కుమార్ ,స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,వెంకటేశ్వర రెడ్డి,సిద్దేశ్వర్ రావు ,వి సాటి అంజి రెడ్డి ,వొుదుగు వొుహన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అమరేందర్,సంతోష్,సత్యనారాయణ,నరేష్,జ్ఞానేశ్వర్ గుప్తా,ఆనంద్ ప్రభు ,భాస్కరెడ్డి,పూజారి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గర్వించదగిన మహానటుడు అక్కినేని

### ఘంటసాల కళా సమితి గౌరవ అధ్యక్షులు శిఖా శాంసన్



**నమస్తే హైదరాబాద్** తెలుగు జాతి గర్వించదగ్గ మహానటుడు అక్కినేని నాగేశ్వరావు అని గంటసాల కళా సమితి గౌరవ అధ్యక్షులు శిఖా శాంసన్ అన్నారు శనివారం అక్కినేని నాగేశ్వరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పల్నాడు జిల్లా క్రోసూరు అమరావతి బస్టాండ్ లోని ప్రయాణికుల ప్రాంగణం నందు ఘంటసాల కళా సమితి గౌరవ అధ్యక్షులు శిఖా శాంసన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర సీమలో ఓ వైవిధ్యమైన అధ్యాయం అక్కినేని అని అన్నారు తెలుగు సినిమా చరిత్రలో ఒకసారి క్రొత్త అధ్యాయాన్ని సృష్టించి తెలుగు ప్రేక్షక అభిమానుల ఆదరణ చూరగొన్న మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు లైలా మజ్ను, అనార్కలి, బాటసారి, ప్రేమనగర్, ప్రేమాభిషేకం, మేఘసందేశం లాంటి సినిమాలు లో , విషాద పాత్రల్లో మిస్సమ్మ, చక్రపాణి, ప్రేమించి చూడు వంటి చిత్రాల్లో హాస్య రస ప్రధాన పాత్రలు, మాయాబజార్ లో అభిమన్యునిగా, చెంచులక్ష్మి లో విష్ణువుగా, భూకైలాస్ లో నారదనిగా, శ్రీకృష్ణార్జున యుద్ధంలో పాండవ మధ్యమునిగా పౌరాణిక పాత్రలో మెప్పించిన మేటి నటుడు అక్కినేని కొనియాడారు ఈ కార్యక్రమంలో కళా సమితి కార్యదర్శి షేక్ మస్తాన్, కూ నా ల నాగరాజు, షేక్ జానీ భాష తదితరులు పాల్గొన్నారు

# శరన్నవ రాత్రి మహోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ -ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబందించిన కరపత్రాలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. మహోత్సవాలకు విచ్చేయవలసినదిగా కమిటీ సభ్యులు ఆయనను ఆహ్వానించారు. విచ్చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి..సీఐ అన్వర్ భాష



**నమస్తే హైదరాబాద్** పట్టణంలోని ప్రకాశం కాలనీలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైమహేంద్ర నాయక్ కలిసి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రకాశం కాలనీ కి సందర్శించి సైబర్ నేరాలు , గాంజా, మాదకద్రవ్యాలు , పేకాట , చైన్ స్నాచింగ్, లోన్ యాప్స్ , బెట్టింగ్ గేమ్స్, ఇంటి దొంగతనాలు , రేసింగ్ వంటి వాటిపై అవగాహన సదస్సు శనివారం జరిగింది .. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీమా సఖి యోజన గురించి మీకు తెలుసా..!




ఏపీలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు అమలు చేస్తున్న పథకాల్లో బీమా సఖి యోజన కీలకమైనది. ఇది గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూపొందించబడింది. ఈ పథకం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%బా×జ%)తో కలిసి అమలవుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిసెంబర్ 9, 2024న హర్యానాలోని పానిపట్లో ఈ యోజనను ప్రారంభించారు, మరియు ఇది దేశవ్యాప్తంగా అమలులో ఉంది. ఆంధ్రప్రదేశ్లో డ్వాక్రా (%ణవజవశ్రీశీజూఎవత్ శీట ఔశీఎవఅ ఖఅస జష్ట్రఅశ్రీసతీవఅ ఱఅ =బత్మీశ్రీ ాతీ-ఋం%) సంస్థలు, మహిళా సమూహాల ద్వారా ఎంపికైన మహిళలకు ఇది అందుబాటులో ఉంది.

పూర్తి వివరాలు,పథక లక్ష్యాలు

గ్రామీణ మహిళలను %బా×జ% ఏజెంట్లుగా (బీమా సఖులుగా) తీర్చిదిద్దడం.బీమా అవగాహన, ఆర్థిక సాక్షరత పెంచడం.మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, కుటుంబ ఆర్థిక భరోసా పెంచడం.దేశవ్యాప్తంగా 1 లక్ష మంది మహిళలను ఒక సంవత్సరంలో ఎంపిక చేయాలనే లక్ష్యం. ఆంధ్రప్రదేశ్లో డ్వాక్రా మహిళల సమూహాల ద్వారా ఇది విస్తరించబడుతుంది.

ఎవరు అర్హులు? (%జుశ్రీఱస్త్రఱఎఱశ్రీఱ్ఎ జతీఱ్వతీఱఱ)

%వయస్సు: 18 నుంచి 70 సంవత్సరాల వరకు (కొన్ని మార్గదర్శకాల ప్రకారం 18-45 సంవత్సరాలు).

విద్యార్హత: కనీసం 10వ తరగతి (క్లాస్ %శ%) ఉత్తీర్ణత.

ప్రాంతం: గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాల్లో నివసించే మహిళలు, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (%దీూా% కుటుంబాలు ప్రాధాన్యత).

ఇతరాలు: ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, మొబైల్ నంబర్ తప్పనిసరి. గ్రాడ్యుయేట్లు అయితే %బా×జ% డెవలప్మెంట్ ఆఫీసర్ పోస్ట్కు అర్హులు.ఎంపిక ప్రక్రియ: డ్వాక్రా సంస్థలు లేదా %బా×జ% బ్రాంచ్ల ద్వారా దరఖాస్తు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక.

ప్రయోజనాలు మరియు ఆదాయ వివరాలు

ఈ పథకం 3 సంవత్సరాల శిక్షణా కాలంలో స్టైపెండ్ (భత్యం) మరియు కమిషన్ ద్వారా ఆర్థిక చేర్పు అందిస్తుంది. మొత్తం 3 సంవత్సరాల్లో రూ.2 లక్షలకు పైగా ఆదాయం సంపాదించవచ్చు.

వివరాలు:ప్రథమ సంవత్సరం: నెలకు రూ.6,000 స్టైపెండ్ ం కమిషన్ (మొత్తం సంవత్సరానికి రూ.48,000 కమిషన్, బోనస్ మినహా).

రెండో సంవత్సరం: నెలకు రూ.5,000 స్టైపెండ్ ం కమిషన్.

మూడో సంవత్సరం: నెలకు రూ.4,000 స్టైపెండ్ ం కమిషన్.కమిషన్: %బా×జ% పాలసీలు విక్రయించినప్పుడు అదనపు కమిషన్ (పాలసీ విలువ ఆధారంగా 10-20% వరకు).

అదనపు ప్రయోజనాలు: శిక్షణ తర్వాత శాశ్వత ఏజెంట్గా పనిచేస్తూ నెలకు రూ.7,000కు పైగా సంపాదించవచ్చు. ప్రచార మద్దతు, మార్కెటింగ్ సహాయం %బా×జ% నుంచి.శిక్షణ మరియు పని వివరాలుశిక్షణ: 3 సంవత్సరాలు. %బా×జ% ప్రొడక్ట్స్, బీమా పాలసీలు, ఆర్థిక సాక్షరత, కస్టమర్ సేవలపై శిక్షణ. ఆన్లైన్/ఆఫ్లైన్ మోడ్యూల్స్ ద్వారా.పని: బీమా సఖులుగా గ్రామాల్లో ప్రజలకు %బా×జ% పాలసీలు (లైఫ్ ఇన్సూరెన్స్, పెన్షన్ ప్లాన్స్) విక్రయించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. ఇంటి వద్దే పని చేసి స్వల్ప శ్రమతో ఆదాయం సంపాదించవచ్చు.

%బా×జ%తో ఒప్పందం:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం %బా×జ%తో %వీశీఖ% కుదుర్చుకుని, డ్వాక్రా మహిళల సమూహాల ద్వారా ఎంపిక, శిక్షణ అందిస్తుంది.దరఖాస్తు ప్రక్రియ (%ఎశీష్ శీాజూజూశ్రీఎ%)ఆధారిక అర్హత తనిఖీ: 10వ తరగతి సర్టిఫికెట్, ఆధార్, బ్యాంకు డీటెయిల్స్ సిద్ధం చేయండి.ఆన్లైన్ దరఖాస్తు: %బా×జ% అధికారిక వెబ్సైట్ %ష్ట్రజూం:/ /శ్రీఱఎఱఅఎఱఖ.ఱఅ%/ (లేదా %దీఱమీ ాఖఎష్ట్రఱ% సెక్షన్)లోకి వెళ్లి, "%దీఱమీ ాఖఎష్ట్రఱ్శీఖఱఖ%" ఆప్షన్ను సెలెక్ట్ చేయండి. ఫారం ఫిల్ చేసి సబ్మిట్ చేయండి.ఆఫ్లైన్: సమీప %బా×జ% బ్రాంచ్ లేదా డ్వాక్రా ఆఫీస్లో దరఖాస్తు చేయవచ్చు. గ్రామ/వార్డు వాలంటీర్లు సహాయం చేస్తారు.

ఎంపిక: దరఖాస్తు తర్వాత ఇంటర్వ్యూ/టెస్ట్ జరుగుతుంది.

స్టేటస్ చెక్: %బా×జ% పోర్టల్లో లాగిన్ అయి చెక్ చేయవచ్చు.ఇతర ముఖ్య సమాచారంప్రారంభ తేదీ: డిసెంబర్ 9, 2024 (దేశవ్యాప్తం).హెల్ప్లైన్: %బా×జ% కస్టమర్ కేర్ - 022-6827-6827 లేదా సమీప బ్రాంచ్కు సంప్రదించండి. ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి శాఖ - 0866-2577777.

# ఉద్యమంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ

**2026 జూన్ కు ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం**

**చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం**

**కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు**

**రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం**

**వరికపూడిశెల పూర్తి చేసి పల్నాడు పల్లెలకు తాగు, సాగు నీరిస్తాం**

**కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహిస్తుంది**

**మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



**నమస్తే హైదరాబాద్ :** ెప్టెంబర్ 20: రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్ర్యం

రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "

మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటి వారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేక పోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి ..విద్రోహ శక్తులుగా మారకూడదు". అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

చెత్తనే కాదు...చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా

"స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్ఛచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతో పాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశాం. 33 వేలకు పైగా మెజారిటీతో మాచర్ల చరిత్రలో లేని విధంగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు గెలిపించారు. మాచర్ల పేరు వినగానే నాకు తోట చంద్రయ్య, జాలయ్య, నంబూరి శేషగిరిరావు లాంటి ప్రజాస్వామ్య వీరులు గుర్తొస్తారు. కత్తి మెడపై పెట్టినా కూడా జై చంద్రబాబు అంటూ చంద్రయ్య ప్రాణాలు వదిలాడు. జాలయ్యను అతి కిరాతంగా హతమార్చారు. ప్రజాస్వామ్యం కోసం నంబూరి శేషగిరిరావు పోరాడారు. వారందరికీ నిండు మనసుతో నివాళులు అర్పిస్తున్నాను". అని సీఎం చంద్రబాబు అన్నారు.

వరికపుడిశెలను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది

పల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారు. మేం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే పోలవరం పూర్తి అయ్యేది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక పనులు వేగవవంతం అయ్యాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళను సంతరించుకున్నాయి. శ్రీకాకుళంలో ఉన్న వంశధారను, గోదావరి, కృష్ణా, రాయలసీమలో పెన్నా నదిని అనుసంధానిస్తాం. ఇప్పటికే గోదావరి కృష్ణా నదిని అనుసంధానించాం. త్వరలోనే గోదావరి వంశధారను అనుసంధానం చేసి పెన్నాను కూడా కలుపుతాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటాను." అని సీఎం అన్నారు.

ప్రభుత్వం తరపున కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు

మాచర్లను మోడల్ మున్సిపాలిటీగా తయారుచేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందని అన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. కారంపొడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మిర్చి రైతుల విజ్ఞప్తి మేరకు మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు.

స్వచ్ఛాంధ్ర- పచ్చదనం పెంపులో అంతా భాగస్వాములు కావాలి

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. అక్టోబర్ 2 కంటే ముందుగానే గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను 100 శాతం క్లియర్ చేశాం. ఈ లక్ష్య సాధనలో సమర్థవంతంగా పనిచేసిన శానిటేషన్ కార్మికులకు, మునిసిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు. సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టిస్తూనే.. ప్రజలు ఇచ్చే చెత్తకు నిత్యావసరాలు ఇస్తూ డబ్బులు ఆదా చేస్తున్నాం. చెత్త నుంచి కరెంటు, కాంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్ కు పంపిస్తున్నాం. అలాగే డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫై మిత్ర సురక్షిత శిబిరాలు, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులకు బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబర్ 2న సఫాయి మిత్రలు, శానిటేషన్ వర్కర్లు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు స్వచ్ఛ వాలంటీర్లను జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పేదలకు లబ్ది కలిగేలా నిర్ణయాలు

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు సూపర్ హిట్ చేశారని సీఎం అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశామన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందిస్తున్నామని తొలివిడతగా రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున రూ.3173 కోట్లు జమ చేశామన్నారు. అత్యంత పారదర్శకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. ఏడాదిన్నరలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని..9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందించబోతున్నామని తెలిపారు. ప్రజలందరికీ లబ్ది కలిగించేలా జీఎస్టీ సంస్కరణలు వచ్చాయని సీఎం అన్నారు. 99 రకాల వస్తువులు 5 శాతం స్లాబ్ లోకి వచ్చాయని తద్వారా ధరలు తగ్గుతాయని ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల ధరలు దిగివస్తాయని వెల్లడించారు. అనంతరం పీ 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మారెడ్డి పల్లా నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఎంపీ, మున్సిపాలిటీ చైర్మన్లు,టిడిపి నాయకులు, అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ఒక సామాజిక బాధ్యత

**పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ అంద్ర ప్రసాద్**

**పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరానికి భారీ స్పందన**

**ఎమ్మెల్యే భాష్యం ప్రైవేట్ సూచనతో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం ఇచ్చిన 30 మంది రక్తదాతలు...**





**నమస్తే హైదరాబాద్** తలసేమియా రోగులతో పాటు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం అత్యవసరం కాగా అందుబాటులో లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలని పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ అంద్ర ప్రసాద్ అన్నారు..స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విద్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్, పలువురు సీనియర్ నాయకులతో కలసి ప్రసాద్ శనివారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అతివల ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రక్తహీనత, క్యాన్సర్ బారిన పడకుండా ఉండటానికి స్వాస్థనారి కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు ... రక్తహీనత గురికాకుండా మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యాధికారి విద్య అన్నారు. ఆరోగ్యకరమైన తల్లి ఆరోగ్యకరమైన కుటుంబాన్ని సమాజానికి ఇస్తుందని గైనకాలజిస్ట్ కూచిపూడి సుజాత అన్నారు... మహిళల్లో రక్తహీనత లోపం నివారించడానికి క్యాన్సర్ నిరోధకానికి సమగ్రంగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు... తొలుత ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ లో భాగంగా మొక్కలు నాటారు... నేతలు భాష్యం ఆంజనేయులు, బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబురావు, మద్దినేని సత్యం, మక్కెన సాగర్, పాటిబండ్ల యోహాన్ జంగాల ప్రసాద్, సరిపూడి గోపి, జాగర్లమూడి రఘు, అజిముల్లా, గంగినేని లీలావతి, ముంతాజ్, సరిపూడి కృష్ణకుమారి, కావూరి సుజాత తదితరులు పాల్గొన్నారు....

## వైసిపి కార్యకర్తలే నా ఊపిరి: డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్



**నమస్తే హైదరాబాద్** పిడుగురాళ్లలో బల్లికురవ మండల కన్వీనర్ దేవినేని కృష్ణ ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొని కార్యకర్తలకు అభివాదం చేశారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ తాను సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చానని అన్నారు. తనకు పలుగు, పారా పట్టుకోవడం వచ్చని, కత్తి పట్టుకొని ఆపరేషన్లు చేయటం వచ్చని చెప్పారు. అద్దంకి నియోజకవర్గం ఈసారి గెలిచి చూపించి జగన్మోహన్ రెడ్డికి అందరం గిఫ్ట్ గా ఇద్దామని అశోక్ బాబు తెలియజేశారు. తాను మాటల మనిషి కాదని చేతల మనిషి అని పేర్కొన్నారు. పార్టీలో చిన్న చిన్న మనస్పర్థలు ఉన్న అందరం కలిసికట్టుగా పనిచేసి వైఎస్ఆర్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని డాక్టర్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ముందు ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ముందు కార్యకర్తలు ఆ తర్వాతే తాను అంటూ డాక్టర్ అశోక్ కుమార్ భావోద్వేగంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సీఐటీయూ వలేటివారిపాలెం మండల నూతన కమిటీ కన్వీనర్ గా సాదు చెన్నకేశవులు,కో- కన్వీనర్ గా మిట్టనోసల సుభాను ఏకగ్రీవ ఎన్నిక

మండల 6వ మహాసభలు తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు అధ్యక్షతన శనివారం జరిగాయి. ఈ మహాసభల కు ముఖ్య వక్తగా జి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగిన శాసనసభ సమావేశాలలో కార్మికులకు 8 నుండి 13 గంటల వరకు పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయం వలన కార్మికులపై తీవ్రమైన పని భారం పడుతుందని పేర్కొన్నారు, మహిళలను రాత్రి వేళల్లో కూడా పని చేయించాలని నిర్ణయించడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వలన పరిశ్రమల అధిపతులపై పర్యవేక్షణ కూడా లోపిస్తుందని పేర్కొన్నారు. ఈపాటికే కనీస వేతనాలు లేక, అదనపు పని భారం తో స్కీమ్ వర్కర్లు, పరిశ్రమల కార్మికులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక వర్గం హక్కులను కాల రాసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బాటలోనే ఇక్కడ కూటమి ప్రభుత్వం పయనిస్తుందని విమర్శ చేశారు. గత ఎన్నికలలో అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు పెంచుతామన్న హామీ నేటికి నెరవేరలేదని విమర్శ చేశారు. తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. గత రెండేళ్ల కాలంలో వలేటివారిపాలెం మండలంలో, కందుకూరు నియోజకవర్గంలో కార్మిక వర్గం తరపున సీఐటీయూ నికరమైన పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఈ పోరాటాల ఫలితంగానే అంగన్వాడి, ఆశా, కాంట్రాక్టు కార్మికులకు కొన్ని సమస్యలై నా పరిష్కారమయ్యాయి అని పేర్కొన్నారు. ఈ కాలంలో కరేడులో బలవంతపు సేకరణ వ్యతిరేకంగా గిరిజనులు, రైతులు,కూలీలు చేస్తున్న పోరాటం మన ప్రాంతంలో స్ఫూర్తిదాయకమని ప్రకటించారు. ప్రభుత్వం విధిస్తున్న నిర్బంధం, అక్రమ కేసులను ఎదుర్కొనే పోరాడుతున్న ఆందోళనకారులను అభినందించారు. వారికి సంఘీభావంగా వలేటివారిపాలెం లోని కార్మిక వర్గం కూడా నిలబడాలని కోరారు.

# సినిమా



## అఖండ 2 నుంచి క్రేజీ అప్డేట్.. 600 మంది డాన్సర్లతో అదిరిపోయే మాస్ సాంగ్.. ఇక రచ్చే..

'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హై-ఆక్టేన్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం'తో రాబోతున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో అదిరిపోయే మాస్ డాన్స్ నంబర్‌ను షూట్ చేస్తున్నారు. 600 మంది డాన్సర్లతో ఈ పాటను చాలా గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. అఖండలో 'జై బాలయ్య' సాంగ్‌కు కొరియోగ్రఫీ చేసిన భాను మాస్టర్, ఇప్పుడు ఈ పాటకు కూడా కొరియోగ్రఫీ చేస్తున్నారు.తమన్ అద్భుతమైన మాస్ నెంబర్ కంపోజ్ చేశారు. బాలయ్య మాస్ డ్యాన్స్ మూమెంట్స్ తో అదరగొడుతున్నారు. ఈ పాట థియేటర్లలో అభిమానులు, ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉండబోతోంది. ఈ సినిమా టీజర్ ఇప్పటికే ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించింది. నందమూరి బాలకృష్ణను మునుపెన్నడూ లేని విధంగా ఫెరోషియస్ అవతారంలో కనిపిస్తూ అభిమానులని ప్రేక్షకులని కట్టిపడేశారు.ఈ భారీ ప్రాజెక్ట్‌లో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఆమె కూడా స్టోరీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా కోసం అద్భుతమైన టెక్నికల్ టీం పని చేస్తోంది. ఎస్. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించగా, సి. రాంప్రసాద్ డీవోపీగా వర్క్ చేస్తున్నారు. ఎడిటింగ్‌ను తమ్మిరాజు నిర్వహిస్తుండగా, ఏఎస్. ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.





## శిలాజిత్‌ను వాడుతున్నారా?.. ఈ మూడు తప్పులను అస్సలు చేయకండి!


ఆయుర్వేదంలో, శిలాజిత్‌ను "రసాయన" అని పిలుస్తారు, అంటే శరీరానికి శక్తివంతమైన టానిక్ అని అర్థం. ఇందులో ఫుల్విక్ ఆమ్లం, 80కి పైగా ఖనిజాలు ఉంటాయి, ఇవి మీ శరీరాన్ని పునరుజ్జీవింపజేస్తాయి. అలాగే ఇది అలసటను తగ్గిస్తుంది, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో పాటు మీ ఎముకలు, కీళ్లను బలపరుస్తుంది. దీన్ని వాడడం వల్ల త్వరగా వృద్యాప్యం కూడా రాదు. అయితే, చాలా మంది దీనిని కొన్ని రోజులు వాడి ప్రయోజనం లేదని మానేస్తున్నారు. కానీ శిలాజిత్ తీసుకునేటప్పుడు ప్రజలు చేసే కొన్ని సాధారణ తప్పుల వల్ల వారు దాని ప్రయోజనాలను పొందట్లేదనే విషయం వారికి తెలియదు. కాబట్టి శిలాజిత్‌ను తీసుకునేటప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఒకసారి చూద్దాం

శిలాజిత్ తీసుకునేప్పుడు చేయకూడని తప్పులు

సరైన క్వాంటిటీలో తీసుకోకపోవడం : చాలా మంది త్వరగా బలం రావాలని శిలాజిత్‌ను ఎక్కువ మోతాదులు తీసుకుంటారు. కొన్నిసార్లు వాటిని తీసుకోవడం కూడా మర్చిపోతారు. ఇలా దీన్ని కరెక్ట్ డైట్‌లో తీసుకోకపోవడం వల్ల దాని ప్రయోజనాన్ని పొందలేరు. ఇలా దాన్ని తప్పుగా వినియోగించడం వల్ల డబ్బు, సమయం రెండే వేస్ట్ అవుతాయి. కాబట్టి దీన్ని సరైన క్వాంటిటీలో రోజుకు 300 నుండి 500 %ఎగ్ర% తీసుకుంటే సరిపోతుంది. అది కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇలా చేస్తే మీరు దాని ప్రయోజనాలను పొందుతారు.

తప్పుడు పదార్థాలతో తీసుకోవడం: కొంతమంది షిలాజిత్‌ను టీ, కాఫీ లేదా ఆల్కహాల్‌తో కలిపి తీసుకుంటారు. ఇలాంటి పదార్థాలు శిలాజిత్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీని వల్ల మీరు దాని ప్రయోజనాలను పొందలేరు. కాబట్టి దాని లక్షణాలను పెంచడానికి మీరు శిలాజిత్‌ను పాలు, గోరువెచ్చని నీరు లేదా తేనెతో తీసుకోవాలి.

ఓపిక లేకపోవడం : శిలాజిత్ అనే తక్షణమే ప్రయోజనాలను అందించేది కాదు. దీనికి కనీసం 6 నుండి 8 వారాల పాటు క్రమం తప్పకుండా వాడితే అప్పుడు మీలో రిజల్ట్ కనిపిస్తాయి. కొన్నిసార్లు, మెదడు, రోగనిరోధక శక్తి లేదా వృద్ధాప్య వ్యతిరేక ప్రభావాలను చూడటానికి 3 నుండి 4 నెలలు సమయం కూడా పట్టవచ్చు. కాబట్టి మీరు దీని ప్రయోజనాలను పొందాలంటే ఓర్పుతో వేచిచూడాల్సి ఉంటుంది. కాబట్టి, శిలాజిత్ పూర్తి ప్రయోజనాలను పొందడానికి, సరైన మోతాదు, సరైన పద్ధతి, ఓపిక అనేది చాలా అవసరం. మరో విషయం ఏమిటంటే మార్కెట్లో ఇప్పుడు చాలా రకాల శిలాజిత్‌లు అందుబాలో ఉన్నాయి. కాబట్టి మీరు కొనుగోలు చేసేప్పుడు అది స్వచ్ఛమైందా, లేదా అనేది కచ్చితంగా తెలుసుకోండి.



## ఏడాదికి ఒక్కసారి మాత్రమే పూసే ఈ పువ్వు మీ అదృష్టానికి చిహ్నం..

కలబంద..ఇది ఒక అద్భుతమైన ఔషధ మొక్క. ఎలాంటి వాతావరణంలో అయినా సులభంగా పెరిగే ఈ మొక్క.. ప్రతి ఇంట్లోనూ తప్పనిసరిగా ఉంటుంది. కలబంద అందానికి, ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తుంది. అయితే, కేవలం కలబంద మాత్రమే కాదు.. కలబంద పువ్వు కూడా పుష్కలమైన ప్రయోజనాలు కలిగి ఉందని మీకు తెలుసా..? అవును, జ్యోతిశాస్త్రం ప్రకారం..కలబంద మొక్కతో పాటు దాని పువ్వులు కూడా అనేక లక్షణాలను కలిగి ఉన్నాయి. కలబంద పువ్వుతో ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే..

కలబంద మొక్కలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. అలాంటి కలబంద మొక్క నారింజ లేదా ఎరుపు పువ్వులతో వికసిస్తే అది శుభ సంకేతంగా పరిగణిస్తారు. కలబంద పువ్వులు అనుకూలమైన వాతావరణ పరిస్థితులలో మాత్రమే వికసిస్తాయి. ఈ కలబంద పువ్వు సంపదను ఆకర్షించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.. దీనివల్ల కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు నెలకొంటాయని చెబుతున్నారు. కుటుంబ సభ్యులలో ప్రేమ నిండివుంటుంది. కలబంద పువ్వు ఎవరి ఇంట్లో పెరుగుతుందో ఆ ఇంట్లోని వారి ఆర్థిక సమస్యలు పరిష్కారమవుతాయి. ఎందుకంటే ఈ పువ్వు సంపదను ఆకర్షించే బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

ప్రతి కలబంద మొక్క పూలు పూయదు. కలబంద మొక్కలను బాగా సంరక్షించినప్పుడు మాత్రమే పుష్పిస్తాయి. ఆర్థిక లాభాల కోసం కలబంద పువ్వులను ఎర్రటి వస్త్రంలో చుట్టి మీ పూజా మందిరం లేదంటే, మీరు డబ్బు దాచుకునే చోట ఉంచండి. దీని వలన మీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

## భారత్‌తో మ్యాచ్.. భయంతో వణికిచస్తున్న పాక్! మోటివేషన్ కోసం..

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఆదివారం తొలి సూపర్ ఫోర్ మ్యాచ్ జరగనుంది. గ్రూప్ స్టేజ్‌లో గ్రూప్ ఏ నుంచి భారత్, పాకిస్థాన్, గ్రూప్ బీ నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ సూపర్ ఫోర్ స్టేజ్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ సూపర్ ఫోర్‌లో ప్రతి జట్టు మిగిలిన మూడు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఈ సూపర్ ఫోర్ పోటీలు భారత్, పాక్ పోరుతోనే మొదలు కానుంది.

ఇప్పటికే గ్రూప్ స్టేజ్‌లో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను టీమిండియా చిత్తుగా ఓడించింది. ఇప్పుడు సూపర్ ఫోర్‌లోనూ అదే రిపీట్ అవుతుందని క్రికెట్ అభిమానులంతా ధీమాగా ఉన్నారు. మరోవైపు పాకిస్థాన్ టీమిండియాతో మ్యాచ్ అంటేనే భయంతో వణికిపోతుంది. ఒక వైపు టీమిండియాకు కనీస పోటీ ఇవ్వలేక, మరోవైపు ఎలాగైనా గెలవాలనే ఒత్తిడిని జయించలేక పాక్ ఆటగాళ్లు అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం మరోసారి టీమిండియాతో మ్యాచ్ అనగానే పాక్ జట్టు మొత్తం తీవ్ర ఒత్తిడిలో ఉంది.

అయితే ఈ ఒత్తిడిని జయించేలా, జట్టు మొత్తంలో ఉత్సాహం నింపేలా ఓ మోటివేషనల్ స్పీకర్‌ను కూడా పాకిస్థాన్ జట్టు హైర్ చేసుకున్నట్లు తెలుస్తోంది. మోటివేషనల్ స్పీకర్ తన స్పీచ్‌లతో పాక్ ఆటగాళ్లలో ఒత్తిడి తగ్గించి, భారత్‌పై గెలిచేలా వారిలో మోటివేషన్ ఇవ్వనున్నాడు. ఈ చర్యతో టీమిండియాతో మ్యాచ్ అనగానే పాకిస్థాన్ టీమ్ మొత్తం ఎంత ఒత్తిడిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరి ఈ మోటివేషన్ స్పీకర్ అయినా పాకిస్థాన్ తలరాత మారుస్తాడో లేదో చూడాలి.



## విధ్వంసం.. ఆసీస్‌పై లేడీ కోహ్లీ విశ్వరూపం! వన్డే చరిత్రలోనే ఫాస్టెస్ట్ సెంచరీ..

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ ?స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో ఇండియన్ ఉమెన్ టీమ్ బ్యాటర్లు రెచ్చిపోతున్నారు. ముఖ్యంగా లేడీ కోహ్లీగా పేరు తెచ్చుకున్న స్మృతి మంధాన అయితే తన విశ్వరూపం చూపిస్తోంది. 413 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో అదే రేంజ్ బ్యాటింగ్ చేస్తూ.. కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన మంధాన.. ఆ తర్వాత స్పీడ్ తగ్గించకుండా అదే ఊపులో సెంచరీ కూడా పూర్తి చేసుకుంది.

కేవలం 50 బంతుల్లోనే మంధాన సెంచరీ మార్క్‌ను అందుకొని.. ఆసీస్ బౌలర్లను ఉతికి ఆరేస్తోంది. ప్రస్తుతం 60 బంతుల్లో 16 ఫోర్లు, 5 సిక్సులతో 120 పరుగులు చేసి దూసుకెళ్తోంది. కాగా వన్డే క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో సెంచరీ చేసిన తొలి బ్యాటర్‌గా మంధాన కొత్త చరిత్ర లిఖించింది. మంధాన బ్యాటింగ్ జోరు ముందు ఆసీస్ బౌలర్లు నిలువలేకపోతున్నారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 47.5 ఓవర్లలో 412 పరుగుల భారీ స్కోర్ చేసి ఆలౌట్ అయింది.

ఆసీస్ బ్యాటర్లలో బెత్ మోనీ సెంచరీతో కదం తొక్కింది. 75 బంతుల్లో 23 ఫోర్లు, ఒక సిక్స్‌తో 138 పరుగులు చేసి అవుట్ అయింది. కాగా ప్రస్తుతం టీమిండియా 20 ఓవర్లలో 2 వికెట్ల కోల్పోయి 206 పరుగులు చేసింది. విజయానికి ఇంకా 207 పరుగులు కావాలి. చేతిలో 8 వికెట్లు ఉన్నాయి. క్రీజ్‌లో స్మృతి మంధానతో పాటు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఉంది. వీళ్లిద్దరూ ఎంత సేపు క్రీజ్‌లో ఉంటే.. టీమిండియాకు విజయావకాశాలు అంత పెరుగుతాయి. ఈ టార్గెట్‌ను టీమిండియా ఛేజ్ చేస్తే.. అది చరిత్ర అవుతుంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..